# నేడు ఉపముఖ్యమంత్రి రాక



పిప్పిరిలోని సభాస్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

బజార్‌హత్నూర్, జూలై 17: ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకానున్న సందర్భంగా బుధవారం కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌష్ ఆలం, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సభాస్థలాన్ని, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. డ్వాక్రా మహిళలతో ముఖాముఖి, మండల ప్రజలతో పాటు రైతులతో మాటామంతి కార్యక్రమంలో పాల్గొంటారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ రాజర్షిషా పిప్పిరి గ్రామంలోని గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట జిల్లా, మండల అధికారులు, నాయకులు ఉన్నారు.

# పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

### టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు సునీల్ చౌహాన్

ఉట్నూర్ రూరల్, జూలై 17: పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు సునీల్ చౌహాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో బదిలీలు, ఉద్యోగోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పాఠశాలలో పని చేస్తున్న పీఈటీ, తెలుగు, హిందీ పండితులను అప్‌గ్రేడ్ చేయాలని, బాలికల ఆశ్రమ పాఠశాలలో పురుష ఉపాధ్యాయులను నియమించడానికి 50 సంవత్సరాల వయస్సును 45 సంవత్సరాలకు తగ్గించి సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞాప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి కృష్ణ, నాయకులు నారాయణ, మనోజ్ రెడ్డి, రాజ్‌కుమార్, పవార్ వినోద్, ధర్మేందర్, రవి, అరుణ్‌సింగ్, కిరణ్, శ్రీనివాస్, కృష్ణ, రాజేశ్ పాల్గొన్నారు.

## కజ్జర్ల వాసికి అంతర్జాతీయ స్థాయి బహుమతి

తలమడుగు, జూలై 17 : కజ్జర్ల గ్రామానికి చెందిన మునుగంటి సాత్విక నేపాల్ రాజధాని కాట్మండులో టార్గెట్ బాల్ టీం అంతర్జాతీయ స్థాయిలో తృతీయ బహుమతిగా కాంస్య పథకాన్ని సాధించినందుకు బుధవారం గ్రామస్తులు శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ బోథ్ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాత్వికను ఆదర్శంగా తీసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గ్రామానికి పేరు తీసుకురావాలని కొనియాడారు. కార్యక్రమంలో అశోక్, ప్రమోద్, సుభాష్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



సాత్వికను సన్మానిస్తున్న గ్రామస్తులు

## గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలి

తాంసి, జూలై 17 : మండలంలో ఇటీవల డాక్టరేట్ పొందిన పొన్నారి గ్రామానికి చెందిన పారిపెల్లి సాయికిరణ్ గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని జగిత్యాల తహసీల్దార్ బత్తుల విశ్వంభర్ అన్నారు. బుధవారం డాక్టరేట్ సాధించిన యువకుడిని నాయకులతో కలిసి శాలువాలతో సన్మానించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాయికిరణ్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాళ్లబండి, ప్రభాకర్, మల్లేశ్, మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ-రఘు, సొసైటీ డైరెక్టర్ చంద్రన్న, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీ రమణ, బీఆర్ఎస్ నాయకులు అండె ఆనంద్, మల్లయ్య, గడుగు గంగన్న, లక్ష్మిపతి పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన మండల నాయకులు

సోన్, జూలై 17: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సోన్ ఎస్ఐ గోపిని బుధవారం మండల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, మధుకర్ రెడ్డి, బండి లింగన్న, రాము ఉన్నారు.

## పండగ సాయన్న జయంతి

కుంటాల, జూలై 17: ముదిరాజ్ నాయకుడు పండగ సాయన్న జయంతిని బుధవారం కల్లూరులో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పాండకత వంశీ, ఉపాధ్యక్షుడు ముందేళ్ల లక్ష్మణ్, ముదేల్ల శంకర్, పిట్ల రాజ్ కుమార్, ప్రశాంత్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ కేసులో నిందితుడి అరెస్టు

నిర్మల్ చైన్‌గేట్, జూలై 17: నిర్మల్ జిల్లా తానూర్ మండలంలో హిట్ అండ్ రన్ కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్పీ జానకిషర్మిల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12 జూన్ 2024న హంగర్ల నుంచి ఎల్వీ రోడ్డు మార్గంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న గంగారెడ్డిని ట్రాక్టర్‌తో ఢీ కొట్టడంతో మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్ వాహనంతో పారిపోవడమే కాకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి నేరం ఒప్పుకోలేదు. ఈ కేసులో పోలీసులు ఆధునిక సాంకేతికతో ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌ను పోలీసులు గుర్తించారు. ట్రాక్టర్ తరోడ గ్రామానికి చెందినదిగా డ్రైవర్ సునీల్ గా గుర్తించారు. డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఈ ప్రమాద కేసులో నిందితుడిని గుర్తించడంలో తానూరు పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుళ్లు పాండు, శివరాంను భైంసా ఏసీపీ అవినాష్ అభినందించారు.











